# పాల్వంచ ప్రభుత్వ ఆసుపత్రికి ఎన్ క్యూ ఏ ఎస్ సర్టిఫికేషన్

## పాల్వంచ ప్రభుత్వ ఆసుపత్రి వైద్య సేవలు బెష్ జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్

*కొత్తగూడెం కలెక్టరేట్, డిసెంబర్ 11, (ప్రజాజ్యోతి)*

పాల్వంచ ప్రభుత్వ ఆసుపత్రిలో గతంలో పోలిస్తే వైద్య సేవలు మరింత మెరుగయ్యాయని ఎందుకు జాతీయస్థాయి ఎన్ క్యూ ఏ ఎస్ సర్టిఫికేషన్‌రావడమే ఉదాహరణ అని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు, పాల్వంచ ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన వైద్య సేవలు, నెలకి నూటికి పెరిగిన ప్రసవాల సంఖ్య సంక్లిష్టమైన ఆపరేషన్లకు కేరాఫ్ అడ్రస్ గా పాల్వంచ ప్రభుత్వ ఆసుపత్రికి దక్కడంతో

మిగతా 2లో...



జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

భద్రాద్రి కొత్తగూడెం

గురువారం | 12 | డిసెంబర్ | 2024 ◆ పేజీలు : 6



**రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**

**ప్రతి 500 ఇండ్ల దరఖాస్తుల క్షేత్రస్థాయి పరిశీలనకు ఒక సర్వేయర్ నియామకం**

**పకడ్బందీగా గ్రూప్ 2 పరీక్షల నిర్వహించాలి**




## ఇందిరమ్మ ఇళ్ల దరఖాస్తుదారుల

# వివరాలు పకడ్బందీగా సేకరించాలి

*భద్రాద్రి కొత్తగూడెం (కలెక్టరేట్), డిసెంబర్ 11 (ప్రజాజ్యోతి):*

డిసెంబర్ 14 న డైట్ చార్జీల పెంపు ప్రార ంభోత ్సవ ము, ఇ ందిర మ ్మ ఇండ్లు,గ్రూప్ 2 పరీక్షల నిర్వహణ, సంక్షేమ హాస్టల్స్ ,తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రివ్యూ నిర్వహించిన మంత్రి పొంగులేటి,రాష్ట్రంలో ఇందిరమ్మ ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకున్న సుమారు 80 లక్షల మంది వివరాలను డిసెంబర్ నెలాఖరులోగా పకడ్బందీగా సేకరించాలని రాష్ట్ర రెవెన్యూ, సమాచార,గృహ నిర్మాణ శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు.బుధవారం రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి హైదరాబాద్ లోని సచివాలయం నుంచి రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి,ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి, తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్‌చైర్మన్‌బుర్ర వెంకటేశం,ఇతర రాష్ట్ర ఉన్నతాధికారులతో కలిసి ఇందిరమ్మ ఇండ్లు,గ్రూప్ 2 పరీక్షల నిర్వహణ, నూతన డైట్ మెనూ పెంపు ప్రారంభోత్సవం కార్యక్రమం,సంక్షేమ హాస్టల్స్ తనికి,తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రివ్యూ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా సమీకృత కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్ తో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ,ప్రజా ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం గడిచిన నేపథ్యంలో మనం చేసిన కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ డిసెంబర్ 9 వరకు

మిగతా 2లో...

## భారజల కర్మాగారాన్ని సందర్శించిన కలెక్టర్ జితేష్ వి. పటేల్



*అశ్వాపురం, డిసెంబర్ 11, ప్రజాజ్యోతి*

అశ్వాపురం మండల పరిధిలోని గౌతమి నగర్ కాలనీలో శబరిగెస్ట్ హౌస్ లో భారజల కర్మాగారం ఇంచార్జ్ జనరల్ మేనేజర్HK శర్మ ఆధ్వర్యంలో ఆఫ్ సైట్ ఎమర్జెన్సీ మాక్ డ్రిల్ భారజల కర్మాగార టెక్నికల్ సిబ్బంది మిట్టగూడెం గ్రామంలో H2S విషవాయువు లీకైనప్పుడు సమీప గ్రామ ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు మరియు స్కూల్లో విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆఫ్ సైట్ ఎమర్జెన్సీ పరిధిలో మా గ్రామాలలో కల్పించాల్సిన మౌలిక సదుపాయాలు విద్య,వైద్యం ఆరోగ్యం, త్రాగునీరు, రోడ్డు రవాణా, సౌకర్యాల వై నిర్లక్ష్యం వహించొద్దని స్థానికంగా ఉండే ప్రజలు H2S విషవాయువు వెలువడినప్పుడు గుడ్డలను తడిపి ముక్కులకు పెట్టుకోమని,పిల్లల విషయంలో జాగ్రత్త వహించాలని పలు జాగ్రత్తలు తెలియజేశారు. కార్యక్రమంలో HK శర్మ జనరల్ మేనేజర్,CAO g. వేణు,k. లత IRO, యోహాన్ సేఫ్టీ మేనేజర్,రాపఫిక్ అహ్మద్ మెయింటెనెన్స్ మేనేజర్, తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన విద్యార్థుల ప్రతిభ కొరకే ఉద్దీపకం వర్క్ బుక్స్

–ఐటీడీఏ పీవో రాహుల్



*బూర్గంపహాడ్,డిసెంబర్ 11, (ప్రజా జ్యోతి ):*

గిరిజన సంక్షేమ శాఖ ప్రాథమిక పాఠశాలలు, జిపిఎస్ పాఠశాలల్లో చదువుతున్న గిరిజన విద్యార్థినీ విద్యార్థులకు ఇంగ్లీష్, గణితంలో కనీస సామర్థ్యాలు లేకపోవడం వలన వెనుకబడిపోవడం గమనించానని వారి విద్యను బలోపేతం

మిగతా 2లో...



## పోలీసులకే సవాలు విసురుతున్న...

# చైన్ స్నాచర్స్

2లో..

◆ కొత్తగూడెం, ప్రజాజ్యోతి

**వరుస ఘటనలతో బెంబేలెత్తుతున్న మహిళలు**

**కానరాని పోలీస్ పెట్రోలింగ్**

**జిల్లా ఎస్పీ సార్... జర దృష్టి సారించరూ..**

జిల్లాలో నిత్యం ఏదో ఒక చోట చైన్ స్నాచర్స్ ఘటనలు జరుగుతున్నాయి. సమస్యాత్మక ప్రాంతాల్లో చైన్ స్నాచర్స గాళ్లు రిక్కిమాటున చెలరేగి పోతున్నారు. మహిళల మెడలో బంగారు గొలుసులను చాకచక్యంగా లాక్కెలుతున్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో చుంచుపల్లి పంచాయతీ పరిధిలో వరుసగా మూడు సంఘటనలు జరిగినప్పటికీ పోలీస్ యంత్రాంగం మాత్రం అప్రమత్తం కావడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. ప్రధానంగా తెల్లవారుజామున, సాయంత్రం, పొద్దు పోయే వేళల్లో ఈ చైన్ స్నాచర్స్ అధికమవుతున్నాయి.

## పాల్వంచ ప్రభుత్వ ఆసుపత్రికి ఎన్ క్యూ ఏ ఎస్ సర్టిఫికేషన్

(మొదటి పేజీ తరువాయి...)

ఈ ఆసుపత్రికి జాతీయస్థాయి ఎన్ క్యూ ఏ ఎస్ సర్టిఫికేషన్ రావడం పట్ల పాల్వంచ ప్రభుత్వ ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తున్న ప్రధాన డాక్టర్లు బుధవారం జిల్లా కలెక్టర్ ను కలిసి ఎన్ క్యూ ఏ ఎస్ సర్టిఫికేషన్ పత్రాన్ని ఆయన చేతుల మీదుగా అందుకున్నారు, ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆసుపత్రిలో మెరుగైన సేవలు అందించడానికి కృషి చేసిన డిసి హెచ్ఎస్ డాక్టర్ రవి బాబు, డాక్టర్ రాంప్రసాద్, డాక్టర్ సోమరాజు దొర, ఇతర వైద్య సిబ్బందిని కలెక్టర్ అభినందించారు, గత నెలలో ప్రసవాల సంఖ్య గణనీయంగా పెరిగి 100 వరకు చేరుకోవడం, ఖరీదైన సంక్లిష్టమైన మోకాళ్లు కీళ్ల మార్పిడి శస్త్ర చికిత్స నిర్వహించడం, రొమ్ము క్యాన్సర్ తో బాధపడుతున్న మహిళలకు వైద్యం అందించడం పట్ల జిల్లా కలెక్టర్ హర్షం వ్యక్తం చేస్తూ ఎందుకు కృషి చేసిన ప్రసూతి వైద్యురాలు డాక్టర్ సరళ, డాక్టర్ సోమరాజు దొర, డాక్టర్ శైలేష్ కుమార్ లను కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు, ఇప్పటికే 78 లక్షల వ్యయంతో స్థానిక ఎమ్మెల్యే సాంబశివరావు డిఎంఎఫ్టి పందుతో కొనుగోలు చేయుటకు టెండర్లు పిలవగా ఆసుపత్రిలో మహిళా శక్తి క్యాంటీన్, ఓపెన్ జిమ్ లను త్వరలో ఏర్పాటు కానున్నాయన్నారు, ప్రజలకు అన్ని రకాల వైద్య సదుపాయాలు అందించడంలో ఎలాంటి సాయం కావాలన్నా తానున్నానన్నారు, ఈ కార్యక్రమంలో వైద్యులతో పాటు నర్సింగ్ సూపర్డెంట్ లక్ష్మి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు

## గిరిజన విద్యార్థుల ప్రతిభ కొరకే ఉద్దీపకం వర్క్ బుక్స్

(మొదటి పేజీ తరువాయి...)

చేయడానికి ఉద్దీపకం వర్క్ బుక్స్ ను ప్రవేశపెట్టడం జరిగిందని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. మంగళవారం బూర్గంపహాడ్ మండలంలోని వేపలగడ్డ జిపిఎస్ పాఠశాలను ఆయన సందర్శించి ఉద్దీపకం వర్క్ బుక్స్ కు సంబంధించిన పాఠ్యాంశాలను విద్యార్థులు ఏ విధంగా చదువుతున్నారో పిల్లలను అడిగి వారి చేత బోర్డుపై రాయించి ఒక్కొక్క విద్యార్థిని వర్క్ బుక్ లోని సారాంశాలను అడిగి తెలుసుకున్నారు. పిల్లలందరూ వర్క్ బుక్ లోని అంశాలను అడిగిన ప్రతి ప్రశ్నకు జవాబు చెప్పడంతో ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడవ తరగతి నుండి 5వ తరగతి వరకు చదువుతున్న గిరిజన పిల్లలు ఇంగ్లీష్ గణితం చదవడం రాయడంలో వెనుకబడి పోతున్నందున గణితంలో గణిత ప్రాథమిక స్థాయి సంఖ్యల నుండి కూడికలు తీసివేతలు గుణకారాలు బాగ హారాలు వాటికి సంబంధించిన కృత్యాలు, చిత్రాలతో విద్యార్థి పాఠశాలల్లో ఆనందంగా ఆహ్లాదంగా నేర్చుకొనుటకు అనుకూలంగా రూపొందించామని తెలిపారు. సంబంధిత ఉపాధ్యాయులు క్రమం తప్పకుండా ప్రతిరోజు ఉదయం సాయంత్రం తప్పనిసరిగా దీనిలోని పాఠ్యాంశాలను విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో బోధించి మరల పిల్లల చేత తోటి పిల్లలకు బోర్డుపై రాయించి చూపెట్టాలని అన్నారు. జిపిఎస్ పాఠశాలల్లో కూడా ఇదే విధంగా విద్యార్థుల పట్ల శ్రద్ధ చూపెట్టి బోధిస్తే తప్పనిసరిగా ప్రైవేటు ఇంగ్లీష్ కాన్వెంట్ స్కూలుకు దీటుగా గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల్లో జిపిఎస్ పాఠశాలల్లో గిరిజన విద్య మెరుగుపడుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం బద్రు, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## రామచంద్రుని పేట రైతులు డిప్యూటీ ఎమ్మార్వో కు వినతి పత్రం అందజేత

*టేకులపల్లి, డిసెంబర్ 11, ప్రజాజ్యోతి:*

టేకులపల్లి మండలంలోని ఎమ్మార్వో కార్యాలయం నందు బుధవారం పిఏసిఎస్ చైర్మన్ లక్కినేని సురేందర్ రావు ఆధ్వర్యంలో రైతులు డిప్యూటీ ఎమ్మార్వోకు వినతి పత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ రామచంద్రుని పేట గ్రామం రైతులు సాగు చేసుకునే వ్యవసాయ భూమికి వర్షానికి వచ్చే నీటిని నిలువ చేయడానికి వాగులో ఒక వద్ద చెక్ డ్యాం కలదు. అట్టి నీటిని రైతులకు వ్యవసాయం నిమిత్తం ఉపయోగపడేలా రైతులకు విద్యుత్ త్రీఫేస్ సరఫరాను ఏర్పాటు చేయాలని డిప్యూటీ ఎమ్మార్వో పి.ముత్తయ్యకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఈసం సురేష్, మేకల ముత్తయ్య, పంజాల రాములు, ఈసం రఘుపతి, బిఆర్ఎస్ నాయకులు చీమల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



# ఇందిరమ్మ ఇళ్ల దరఖాస్తుదారుల వివరాలు పకడ్బందీగా సేకరించాలి

(మొదటి పేజీ తరువాయి...)

ఘనంగా నిర్వహించిన వేడుకలకు మరియు సామాజిక ఆర్థిక విద్య ఉపాధి రాజకీయ మరియు కుల సర్వే ఇంటింటి కుటుంబ సర్వే విజయవంతంగా పూర్తి చేసిన నందులకు జిల్లా కలెక్టర్లను, అధికారులకు, సిబ్బందికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. డిసెంబర్ 5న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఇందిరమ్మ ఇండ్ల యాప్ ప్రారంభించుకున్నామని అన్నారు. ప్రజాపాలన ద్వారా మనకు సుమారు 80 లక్షల వరకు ఇందిరమ్మ ఇండ్ల కోసం దరఖాస్తులు వచ్చాయని, ఇందిరమ్మ ఇండ్ల యాప్ ద్వారా 80 లక్షల దరఖాస్తులకు సంబంధించి సంపూర్ణ వివరాలు డిసెంబర్ నెలాఖరు లోపు సేకరించాలని, ప్రతి 500 ఇండ్ల దరఖాస్తుల సర్వే కోసం ఒక సర్వేయర్ ను ఏర్పాటు చేసుకోవాలని అన్నారు, పంచాయతీలలో, మున్సిపాలిటీలలో, కార్పొరేషన్లలో ఇందిరమ్మ ఇండ్ల కమిటీలను నియమించామని, వీరిని సమన్వయం చేసుకుంటూ వివరాల సేకరణ జరగాలని, షెడ్యూల్ ముందస్తుగానే ఇందిరమ్మ కమిటీల ద్వారా ప్రజలకు తెలియజేయాలని మంత్రి సూచించారు, ప్రస్తుతం మనం ఇందిరమ్మ ఇండ్ల యాప్ ద్వారా సేకరించే డేటా రాబోయే 4 సంవత్సరాలు ఉపయోగ పడుతుందని, ఈ అంశాన్ని దృష్టిలో ఉంచుకొని పక్కాగా వివరాల సేకరణ ఉండాలని అన్నారు, ఈ సర్వేలో ఇందిరమ్మ ఇండ్ల కోసం వచ్చిన ప్రతి దరఖాస్తు వివరాలను క్షేత్ర స్థాయిలో పరిశీలించి, ప్రస్తుతం నివసిస్తున్న ఇంటి ఫోటో నమోదు చేయాలని అన్నారు, ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పిల్లలకు అందించే డైట్ చార్జీలను 40 శాతం పెంచిందని, డైట్ చార్జీల పెంపు లాంచ్ కార్యక్రమంతో పాటు ఈ విద్యా సంస్థలను రెగ్యులర్ గా తనిఖీ చేయాలని, ఈ పాఠశాలలో విద్యార్థులకు మెరుగైన ఆహారం అందిదిశగా కృషి చేయాలని అన్నారు, హస్టల్స్ కు సన్నరకం బియ్యం సరఫరా చేస్తున్నామని, ఇందులో అధికంగా నూక వస్తుందని ఫిర్యాదులు ఉన్నాయని వీటిని పరిశీలించి కలెక్టర్లు నాణ్యమైన బియ్యం, విద్యాసంస్థలకు చేరేలా చూడాలని మంత్రి ఆదేశించారు, రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి మాట్లాడుతూ, ప్రజా పాలన ద్వారా సేకరించిన దరఖాస్తు లలో ఇందిరమ్మ ఇండ్ల కింద ప్రభుత్వానికి 80 లక్షల దరఖాస్తులు వచ్చాయని, వీటిని సర్వేయర్ ద్వారా ఇంటింటికి తిరుగుతూ క్షేత్ర స్థాయిలో విచారణ చేపట్టడం జరుగుతుందని అన్నారు, జిల్లాల్లో ఇందిరమ్మ ఇండ్ల కోసం ఎంతమంది దరఖాస్తు చేసుకున్నారు, ప్రతి 500 ఇండ్ల దరఖాస్తులు సర్వే కొసం ఒక సర్వేయర్ చొప్పున సర్వే చేసేందుకు అవసరమైన సిబ్బంది గుర్తించి వారికి శిక్షణ కార్యక్రమం 2 రొజులలో పూర్తి చేయాలని అన్నారు, సర్వే కోసం నగరంలోని వార్డు అధికారులు, బిల్ కలెక్టర్, జూనియర్ అసిస్టెంట్, రూరల్ ప్రాంతాల్లో గ్రామస్థాయి సిబ్బంది సర్వేయర్ లుగా నియమించాలని అన్నారు, ప్రజా పాలనలో ఇందిరమ్మ ఇండ్ల కొసం దరఖాస్తు చేసుకున్న ప్రజలకు యాప్ ద్వారా సిబ్బంది వివరాల సేకరణకు వస్తున్నారని ముందస్తు సమాచారం అందించాలని అన్నారు, ఇందిరమ్మ ఇండ్ల సర్వే పై ప్రజలకు విస్తృతంగా ప్రచారం చేయాలని అన్నారు, ఇందిరమ్మ ఇండ్ల కోసం నూతన దరఖాస్తులు తీసుకోవడానికి వీలు లేదని, పాత దరఖాస్తుల పరిశీలన కొసం మాత్రమే సర్వే చేస్తున్నామని అన్నారు, ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల సర్వే కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలను భాగస్వామ్యం చేయాలని అన్నారు, ప్రతి సర్వేయర్ రొజుకు 20 ఇండ్ల దరఖాస్తుల సర్వే పూర్తి చేయాలని అన్నారు, గ్రూప్ 2 పరీక్షలను ఎటువంటి పొరపాట్లు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలని సీఎస్ అధికారులకు సూచించారు. డిసెంబర్ 14న జిల్లాలలో ఉన్న రెసిడెన్షియల్ పాఠశాలలు, సంక్షేమ హాస్టల్స్, మాడల్ స్కూల్స్, ఆశ్రమ పాఠశాలలు, కేజీబీవిలో 40% డైట్ చార్జీల పెంపు లాంచ్ కార్యక్రమం ఘనంగా నిర్వహించాలని సీఎస్ ఆదేశించారు, డైట్ చార్జీల పెంపు ప్రారంభోత్సవ కార్యక్రమానికి పిల్లల తల్లిదండ్రులను ఆహ్వానించాలని, ముఖ్యంగా తల్లి హాజరయ్యే విధంగా చూసుకోవాలని అన్నారు, ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు డైట్ చార్జీల పెంపు లాంచ్ కార్యక్రమం జరగాలని, ఆ రోజు విద్యార్థులకు స్పెషల్ ఆహారం అందించాలని, ప్రతి విద్యా సంస్థలు మెన్యు కు సంబంధించి వివరాల ఫ్లెక్సీ ప్రచురణ చేయాలని అన్నారు, పాఠశాలల్లో వంట గది నిర్వహణ, పిల్లలకు అందించాల్సిన నాణ్యమైన ఆహారం తదితర అంశాలపై స్టాఫ్ కు అవగాహన కల్పించాలని అన్నారు, డైట్ చార్జీల పెంపు కార్యక్రమంలో మంత్రులు, జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యేలు పోలీసు ఉన్నతాధికారులు, రెవెన్యూ డివిజన్ అధికారులు ఉన్నతాధికారులు పాల్గొనేలా చూడాలని సీఎస్ తెలిపారు, తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ బుర్ర వెంకటేశం మాట్లాడుతూ, గ్రూప్ 1 & గ్రూప్ 3 పరీక్షలను విజయవంతంగా నిర్వహించామని, ఈ సంవత్సరం చివరగా గ్రూప్ 2 పరీక్షలను డిసెంబర్ 15,16వ తేదీలలో 2 సెషన్స్ లలో జరుగుతాయని అన్నారు, గ్రూప్ 2 పరీక్షలలో అభ్యర్థులకు ప్రత్యేకంగా ఓఎంఆర్ షీట్ అందించడం జరుగుతుందని అన్నారు, గ్రూప్ 2 పరీక్షల నిర్వహణ సంబంధించి చేసిన ఏర్పాట్లను, పాటించాల్సిన నియమాలను తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు, ప్రతి పరీక్ష చాలా కీలకమని, ఎక్కడ ఎటువంటి చిన్న పొరపాటు జరగకుండా పకడ్బందీగా పరీక్షను నిర్వహించాలని చైర్మన్ కలెక్టర్లను కోరారు, ప్రతి అభ్యర్థికి ఓఎంఆర్ షీట్ ప్రత్యేకంగా ఉన్నందున పరీక్ష హాలలో అభ్యర్థి రాకపోయినా అతని స్థానంలో ఓఎంఆర్ షీట్ ప్రశ్నాపత్రం అలాగే పెట్టాలని, ఒకరి ఓఎంఆర్ షీట్ మరొకరికి ఇవ్వడానికి వీలు లేదని, పరీక్షా కేంద్రాలకు అభ్యర్థుల సకాలంలో చేరుకునేలా ముందుగానే విస్తృత ప్రచారం జిల్లాలలో కల్పించాలని, పరీక్ష సమయాలు, గేటు ఏ సమయంలో మూసివేస్తాం వాటి అంశాలు విస్తృతంగా ప్రచారం చేయాలని అన్నారు, వీడియో కాన్ఫరెన్స్ అనంతరం పాల్గొన్న జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మాట్లాడుతూ, జిల్లాలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక యాప్ సర్వే త్వరితగాతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు, జిల్లాలోని అన్ని శాఖల వసతి గృహాలలో 14న నిర్వహించే కార్యక్రమాలకు ప్రజాప్రతినిధులను మరియు తల్లిదండ్రులను ఆహ్వానించాలని, కార్యక్రమం నిర్వహణకు అన్ని ఏర్పాట్లు సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు, అన్ని పాఠశాలల మరియు వసతి గృహాల ఆవరణలో మునగా, చింత, ఉసిరి, తులసి మరియు వెలగా మొక్కలను విస్తృతంగా నాటాలని అధికారులను ఆదేశించారు, ఈ వీడియో సమావేశంలో డిడి ట్రైబల్ వెల్ఫేర్ మణెమ్మ, సిపిఓ సంజీవరావు, ఎస్సీ సంక్షేమ అధికారి అనసూయ, బీసీ సంక్షేమ అధికారి ఇందిరా రెసిడెన్షియల్ కళాశాలలో ప్రిన్సిపల్, సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.

# పోలీసులకే సవాలు విసురుతున్న చైన్ స్నాచర్స్

*కొత్తగూడెం / డిసెంబర్ 11 (ప్రజాజ్యోతి):*

గంజాయి మత్తుకు అలవాటు పడ్డ యువకుడు ఎంజాయి ముసుగులో ఇలాంటి ఘటనలకు పాల్పడుతున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. ప్రధానంగా మద్య వయస్సు ఉన్న మహిళలనే టార్గెట్ చేస్తూ వారు నివసించే ఇళ్ల చుటూట వారం రోజులు గమనిస్తూ అదను చూసి అలాంటి మహిళల మెడలో నుంచి గొలుసులను లాక్కెలుతున్నారు. చైన్ స్నాచర్స్ వీలుగా పట్టణాన్ని దాటి వెళ్ళేందుకు వరకు సులభంగా గమ్యాన్ని ఎంచుకుంటున్నారు. జనసంచారం లేని ప్రాంతాల్లో ప్రజలు ఎక్కువగా ఇళ్ల నుంచి ప్రదేశాలను ఎదుర్కొని మాటుగా అటువైపు వచ్చే మహిళల గొలుసులను లాక్కెలుతున్నారు. ఆ క్రమంలో మహిళలు పెద్ద ఎత్తున కేకలు వేసినప్పటికీ ఫలితం లేకుండా పోయింది. మహిళలు తేరుకునే లోపే ఆ చైన్స స్నాచర్స్ సంఘటన స్థలం నుంచి కనుమరుగవుతున్నారు. ప్రధానంగా పండుగ వేళల్లో ఇళ్ల ముందు ముగ్గులు వేసి మహిళను గమనిస్తూ భహిర్బుమికని బయటకు వెళ్ళే మహిళలను వెంబడిస్తూ ద్విచక్ర వాహనాలను ఆ యువకులను గుర్తు పట్టకుండా ముఖానా రుమాలు కట్టుకుని జాగ్రత్త పడుతున్నారు. వరుస ఘటనలు జరుగుతున్న పోలీసుల నిఘా నేత్రం సన్నగిల్లుతుందా... ఇప్పటికే కొత్తగూడెం వ్యాప్తంగా చైన్ స్నాచర్స్ ఘటనలు వరుసగా జరుగుతున్నప్పటికీ వారిని నివారించడంలో పోలీసులు విఫలమవుతున్నారు. ప్రజల నుంచి పెద్ద ఎత్తున విమర్శలు గుప్పిస్తున్నారు. ప్రధానంగా చుంచుపల్లి ఏరియాలో వారంలోనే మూడు ఘటనలు జరిగాయంటే పోలీసుల పెట్రోలింగ్ లేక పోవడమే అని పలు ఆనరనోపనలు వినిపిస్తున్నాయి. రాత్రి వేళలో సమస్యాత్మక ప్రాంతాలలో ఇలాంటి ఘటనలు చోటు చేసుకోకుండా పోలీసుల నిఘా నేత్రాన్ని కట్టుదట్టంగా వ్యవహరించచాలని జిల్లా పోలీసు బాసే చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



# అశ్వాపురం మండలం విషయంలో నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్న పాయం

### మండల అభివృద్ధి కి సవతి తల్లి ప్రేమ చూపిస్తున్న పాయం

### బి ఆర్ఎస్ యువజనఅధ్యక్షుడు గద్దల.రామకృష్ణ



**అశ్వాపురం, డిసెంబర్ 11, ప్రజా జ్యోతి**

అశ్వాపురం మండలంపై సవతి తల్లి ప్రేమ చూపిస్తున్న ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అని బిఆర్ఎస్ పార్టీ మండల యువజన అధ్యక్షుడు గద్దల రామకృష్ణ విమర్శించారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో పినపాక మాజీ శాసనసభ్యులు రేగా.కాంతారావు పినపాక నియోజకవర్గం అభివృద్ధి సంక్షేమం లో ముందు ఉండాలని గత ముఖ్యమంత్రి కేసీఆర్ మరియు సంబంధిత మంత్రుల దగ్గర మాట్లాడి పినపాక నియోజకవర్గానికి కొన్ని వందల కోట్లు నిధులు మంజూరు చేయించారు. అందులో భాగంగా నాలుగు గ్రామపంచాయతీల చిరకాల వాంఛ ఆయన ఇసుక వాగు 7 కోట్ల రూపాయలతో , లోతు వాగు 5 కోట్ల రూపాయలతో బ్రిడ్జిలు మంజూరు చేయించారు. అశ్వాపురంలో ప్రధాన రహదారి కి డబల్ రోడ్డు ,సెంట్రల్ లైటింగ్, మరియు డ్రెయిన్ కు 4 కోట్ల రూపాయలు, అశ్వాపురం రైల్వే స్టేషన్ రోడ్డు కు 2 కోట్ల రూపాయలు, ప్రధాన రహదారి నుండి నవోదయ పాఠశాల వరకు బీటీ రోడ్డు 1 కోటి 50 లక్షలు, ప్రతి మారుమూల గ్రామానికి ఒక బీటీ రోడ్డు అనేక సిమెంట్ రోడ్లుకు నిధులు తీసుకురావడం జరిగింది. ఎన్నికల నియమావళి అమలులో ఉన్నందున ఈ పనులు మధ్యలో ఆగిపోవడం , ఆ తరువాత ఎన్నికలలో బిఆర్ఎస్ ప్రభుత్వం పోయి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం రావడం , పినపాక నియోజకవర్గం లో పాయం వెంకటేశ్వర్లు గెలవటం జరిగింది. మండలంలోని ప్రజల శ్రేయస్సు దృష్టిలో పెట్టుకొని స్థానిక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ఈ పనులను కొనసాగించి త్వరితగతిన పూర్తిచేయాలని డిమాండ్ చేశారు.

**నవోదయ పాఠశాల , పాలిటెక్నిక్ కళాశాల వేరే మండలాలకు తరలిస్తే ఊరుకోం...**

గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో మొండికుంట గ్రామపంచాయతీ పరిధి లో బీజి కొత్తూరు నందు నవోదయ పాఠశాలను పట్టుబట్టి మంజూరు చేయించిన పినపాక మాజీ శాసనసభ్యులు రేగా. కాంతారావు. అదేవిధంగా ప్రధాన రహదారి నుండి 1 కోటి 50 లక్షలు బీటీ రోడ్డు నిర్మాణం , నవోదయ పాఠశాలకు కావలసిన 30 ఎకరాల ప్రభుత్వ భూమిని గుర్తించి అప్పటి జిల్లా కలెక్టర్ మండల తహసిల్దార్ పర్యవేక్షణలో భూమిని కేటాయించడం జరిగింది. ఇట్టి నవోదయ పాఠశాలను పినపాక మండలం గోపాలరావు పేటకు , పాలిటెక్నిక్ కళాశాలను బూర్గంపాడు మండలం కృష్ణ సాగర్ కు తరలించే ఆలోచనలో పినపాక శాసనసభ్యులు పాయం. వెంకటేశ్వర్లు ఉన్నారని ఆరోపించారు. ఇలాంటి ఆలోచనలను పాయం వెంకటేశ్వర్లు వెంటనే ఉపసంహరించుకోవాలని ,మండల అభివృద్ధిని అడ్డుపడితే ప్రజలు తిరగబడతారని హెచ్చరించారు.

## ఐక్యంగా ముందుకు వెళ్దాం

### మున్నూరుకాపుల సమస్యలను పరిష్కరించడమే ప్రధాన కర్తవ్యం...

### కురిసెట్టి నాగబాబు.. మున్నూరుకాపు మండల అధ్యక్షులు

**అశ్వారావు పేట, డిసెంబర్ 11, ప్రజాజ్యోతి:**

ప్రతి మున్నూరు కాపు కుటుంబ సభ్యులను కలుపుకుంటూ ఐక్యంగా ముందుకెళదామని, వారి సమస్యలను పరిష్కరించటమే ప్రధాన కర్తవ్యం అని మున్నూరుకాపుల అధ్యక్షులు కురిసెట్టి నాగబాబు నాయుడు అన్నారు. బుధవారం నియోజకవర్గ కేంద్రంలోని షిరిడిసాయి నగర్ లో మున్నూరుకాపు మండల సమావేశం ప్రధాన కార్యదర్శి కట్టా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు నాగబాబు మాట్లాడుతూ నూతనంగా మండల కార్యవర్గాన్ని ఎన్నుకున్నందుకు ప్రతి మున్నూరుకాపు సోదరుడికి కృతజ్ఞతలు తెలుపుతున్నామని, వారి ఆశలకు ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తామని తెలిపారు. పెద్దల సలహాలతో త్వరలోనే సమస్యలను పరిష్కరించే విధంగా ప్రణాళికలు రూపొందిస్తున్నామన్నారు ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం గౌరవ సలహాదారులు చిన్నంశెట్టి సత్యనారాయణ, పాశం రామారావు, మండల యూత్ అధ్యక్షులు చిక్కం గోపాల కృష్ణ, కోశాధికారి కట్టా సుబ్బారావు, పట్టణ అధ్యక్షులు దండ బత్తుల రమేష్, పట్టణ యూత్ అధ్యక్షులు చిన్నంశెట్టి పవన్, మండల ఉపాధ్యక్షులు పసుపులేటి రామస్వామి నాయుడు, తోట దుర్గారావు, ఉపేంద్ర రావు, కొట్టే శ్రీనివాసరావు, చిన్నంశెట్టి సురేష్, దండాబత్తుల నరేష్, తిరుమల శెట్టి అప్పారావు, తదితరులు పాల్గొన్నారు.



## నిరుపేద దళితులకు డబుల్ బెడ్ రూములు అందేనా



**భద్రాచలం టౌన్, డిసెంబర్ 11 (ప్రజాజ్యోతి )**

బుధవారం ఏ ఎం సి కాలనీ నందు దళిత ప్రజా సంఘం జిల్లా అధ్యక్షుడు అల్లాడి జయరాజు నేతృత్వంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో స్థానికంగా నిర్మించిన డబల్ బెడ్ రూములు పక్కదారి పడుతున్నాయని, రోజువారీ కష్టం చేసే వారికీ, అర్హులైన వారికి, దళితులకు డబల్ బెడ్ రూంలు అందటంలేదని, గత టీఆర్ఎస్ గవర్నమెంట్ లో దళితులకి డబల్ బెడ్ రూముల పంపిణీలో అన్యాయం జరిగిందని అన్నారు ఈ ప్రజా ప్రభుత్వంలోనైనా డబుల్ రూమ్స్ వస్తాయి అని ఎదురుచూస్తున్న వారికి అందుతాయి అనుకున్న లోపే పక్కదారి పడుతున్నాయని. రోజువారి కష్టం చేస్తూ నెలకి 4000,3000 అద్దెలు కట్టలేక అవస్థలు పడుతున్నారని, 20 సంవత్సరాల నుంచి అద్దె ఇంట్లో ఉంటూ జీవిస్తున్న దళితులకి ఒక్క డబల్ బెడ్ రూమ్ కూడా అందలేదని అయినా ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో శాంతి రాజు, చీకటి దశమ్ బాబు, రాజు, బర్ల రామకృష్ణ, దాసరి సామేలు, కొంగ దిలీప్ , కొంగ సుధీర్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రకృతి సౌందర్యానికి పర్యావరణమే మూలాధారం

**భద్రాచలం టౌన్, డిసెంబర్ 11(ప్రజాజ్యోతి )**

బుధవారం గీతా జయంతి సందర్భంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సుందరీకరణలో భాగంగా ప్రిన్సిపల్ డా.జాన్ మిల్టన్ ఆధ్వర్యంలో భద్రాద్రి పట్టణ ప్రముఖ పర్యావరణ ప్రేమికుడు డా.గోళ్ళ భూపతిరావు సలహాలతో కళాశాల ప్రణాళిక అభివృద్ధి కమిటీ చైర్మన్ డా.బూసిరెడ్డి శంకర్ రెడ్డి పాల్గొని మొక్కలు నాటారు ఈ సందర్భంగా డా.బూసిరెడ్డి శంకర్ రెడ్డి మాట్లాడుతూ ప్రకృతి సౌందర్యానికి పర్యావరణమే మూలాధారం అని అవకాశం ఉన్న ప్రతి చోట మొక్కలు నాటి సుందర నందనవనాలుగా తయారు చేయాల్సిన బాధ్యత ప్రతి వ్యక్తిపై ఉందని పేర్కొన్నారు. భద్రాచలం ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులను ఉన్నతంగా తీర్చేదిద్దాల్సిన బాధ్యత అధ్యాపక బృందం తీసుకోవాలని, ఐటీసీ, భద్రాచలం పట్టణ చుట్టుప్రక్కల ప్రాంతంలోని ప్రముఖుల దాతలందరి సహాయ సహకారాలు తీసుకొని తాము కళాశాల అభివృద్ధి పనుల కోసం కృషి చేస్తామని డా.బూసిరెడ్డి శంకర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక బృందం తో పాటు సిబ్బంది పాల్గొన్నారు.



## భద్రాద్రి రామయ్యకు నిత్యకల్యాణం



**భద్రాచలం, డిసెంబర్ 11 (ప్రజాజ్యోతి ):**

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి దేవస్థానంలో సీతారాముల నిత్యకల్యాణం బుధవారం వైభవంగా నిర్వహించారు. తెల్లవారుజామునే ఆలయ తలుపులు తెరిచి స్వామివారికి సుప్రభాతం పలికి, ఆరాధన, అరగింపు, సేవాకాలం, నిత్యహోమాలు, నిత్యబలిహరణం తదితర పూజలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. నిత్యకల్యాణంలో పాల్గొన్న జంటలకు స్వామివారి ప్రసాదాలను, శేషవస్త్రాలను అందజేశారు.

## గుంతలను పూడ్పించిన ఎస్సై



**భద్రాచలం, డిసెంబర్ 11 (ప్రజాజ్యోతి ):**

భద్రాచలం అంబేద్కర్ సెంటర్ ప్రధాన రహదారి గుంతలమయంగా ఉండటంతో టౌన్ ఎస్సై విజయలక్ష్మి మానవత్వం చాటుకున్నారు. రహదారిలో వచ్చిపోయే వాహనాలు గుంతల్లో పడి ప్రమాదాలకు గురికావడంతో చలించిపోయిన ఎస్సై విజయలక్ష్మి తానే స్వయంగా సొంత ఖర్చులు వెచ్చించి సిమెంట్, గ్రావెల్, ఇసుక తెప్పించి ప్రధానరహదారిపై పడిన గుంతలను పూడ్పించారు. దీంతో వాహనదారులు ఎస్సై పనితీరును మెచ్చుకుని ధన్యవాదాలు తెలిపారు.

## 24గంటల్లో మోహన్ బాబును అరెస్ట్ చేయకపోతే తన ఇంటిని ముట్టడిస్తాం

### భద్రాచలం జర్నలిస్టుల జేఏసి




**భద్రాచలం టౌన్, డిసెంబర్ 11 (ప్రజాజ్యోతి )**

తెలంగాణ రాష్ట్ర రాజదాని హైదరాబాద్ నగరంలో టీవీ9 ప్రతినిధి రంజిత్ పై దాడి చేసిన మోహన్ బాబును వెంటనే అరెస్ట్ చేసి చట్ట పరమైన చర్యలు తీసుకుని శిక్షించాలని భద్రాచలం జర్నలిస్టుల జేఏసీ అధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. మోహన్ బాబుపై హత్యాయత్నం కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని, 24 గంటల్లో అరెస్ట్ చేయకపోతే భద్రాచలం జర్నలిస్టుల జేఏసి అధ్వర్యంలో మోహన్ బాబు ఇంటిని ముట్టడిస్తామని భద్రాచలం జర్నలిస్ట్ జేఏసి హెచ్చరించింది. పట్టణంలోని ప్రధాన రహదారిపై ర్యాలీ అనంతరం సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు నినాదాలు చేసి నిరసన తెలిపి ఆర్డీవో దామోదర్ కు మెమోరాండం అందించారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం జర్నలిస్టుల జేఏసి నాయకులు పాల్గొన్నారు.

## ఇంటింటా ఇందిరమ్మ ఇండ్ల సర్వే ప్రారంభం

### వివరాలను యాప్‌లో నమోదు చేస్తున్న అధికారులుభద్రాద్రి కొత్తగూడెం జిల్లా



*జూలూరుపాడు డిసెంబర్ 11 (ప్రజా జ్యోతి )*

మండల వ్యాప్తంగా ఇందిరమ్మ ఇంటింటి సర్వే మొదటిరోజు ప్రారంభమైంది ఈ సర్వేలో ఇంటి యొక్క స్థితి సొంత ఇంటి స్థలం ఉందా లేదా ఇంటి యొక్క పై కప్పు రకం, గోడలా రేకులా, తడికలఇల్లా పరదాలతో ఉందా ఎవరు అర్హులు అనే వివరాలను, ఇంటి యజమానితో సహా ఇంటి ఫోటోలు ఖాళీ స్థలం ఉంటే ఖాళీ స్థలానికి సంబంధించిన పత్రాలను మరియు స్థలాన్ని కూడా యాప్ లో పొందుపరచడం జరుగుతుందని సర్వే అధికారులు తెలియజేస్తున్నారు. ప్రతి గ్రామంలో సర్వే అధికారులతో పాటు ఆ గ్రామంలో ఉన్న కార్యదర్శులు కూడా సర్వేలో పాల్గొంటున్నారు.

## గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యం



*టేకులపల్లి, డిసెంబర్ 11,ప్రజాజ్యోతి:*

మండలంలోని సిద్దారం దేవాలయం సమీపంలో గుర్తుతెలియని వ్యక్తి మృత దేహం లభ్యమైనట్లు బోడు ఎస్సై పి.శ్రీకాంత్ తెలిపారు.దాదాపు 45ఏళ్లవయసున్న వ్యక్తి, చామనచ్చాయా శరీర రంగు కలిగి, నలుపు తెలుపు రంగు జుట్టు కలిగి, నలుపు రంగు ప్యాంటు తో ఉన్నాడు. పైన పేర్కొన్న వ్యక్తి తాలూకా వారు ఎవరైనా గుర్తుపట్టినట్లయితే టేకులపల్లి మండలం బోడుపోలీస్ స్టేషన్‌నెంబర్‌కి 8712682077ఫోన్‌మిగతా విషయాల గురించి సంప్రదించగలరని ఎస్సై శ్రీకాంత్ తెలిపారు.

## నూతన చైర్మన్ కు ఘన సన్మానం...



*దమ్మపేట,డిసెంబర్ 11(ప్రజాజ్యోతి );*

దమ్మపేట మార్కెట్ యార్డ్ కమిటీ నూతన చైర్మన్ వాసం రాణీ దంపతులను ఆదివాసీ నాయకపోడు సంఘం ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర అధ్యక్షులు పసుల బుచ్చయ్య,జిల్లా అధ్యక్షులు సోమిని శివశంకర వర ప్రసాద్ లు వాసం దంపతులకు శాలువా కప్పి, పుష్ప గుచ్ఛాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సన్మాన కార్యక్రమం లో జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్ళ దుర్గయ్య,దమ్మపేట మండల అధ్యక్షులు రావుల రామకృష్ణ, అశ్వారావుపేట మండల అధ్యక్షులు నారం సీతా రామ్ సింగ్ తధితరులు పాల్గొన్నారు.

## యువజన కాంగ్రెస్ పట్టణ అధ్యక్షునిగా ... పైడిపల్లి

### ★అభినందనలు వ్యక్తం చేసిన యువ సంఘాలు

### పైడి పల్లి వెంకట కృష్ణయ్య ఫౌండేషన్,రాహుల్ గాంధీ ఫౌండేషన్‌ద్వారా సేవా కార్యక్రమాల పై అభినందన వెల్లువ



*పాల్వంచ:06డిసెంబర్:*

పాల్వంచ యువజన కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులుగా పైడిపల్లి దుర్గా మహేష్ అత్యధిక మెజారిటీతో విజయ దుందుభి మ్రోగించారు.పలు యువ సంఘాలు హర్షంవ్యక్తంచేశారు.ఈ పదవికీ అనేక మంది పోటీ చేసినా, యువత అత్యధికం దుర్గామహేష్‌వైపే మొగ్గుచూపారు. అజాత శత్రువు, అందరికీ సుపరిచితుడు,వివాదరహితుడు తలలో నాలుకలా ఉండే దుర్గా మహేష్‌ను యువజన కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులుగా ఎన్నుకోవడం పట్ల సర్వత్రా హర్షం వ్యక్తం చేస్తున్నారు. దుర్గా మహేష్ గతంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎన్ఎస్ యూఐ పట్టణ అధ్యక్షునిగా, జిల్లా కార్యదర్శిగా బాధ్యతలు నిర్వర్తించారు. తమ తాతయ్య పేరున ఏర్పాటు చేసిన "పైడిపల్లి వెంకటకృష్ణయ్య ఫౌండేషన్"ద్వారా 2004 నుండి అనేక సేవా కార్యక్రమాలు మారుమూల గిరిజన ప్రాంతాలలో, తండాలలో నిర్వహించారు. ఆపదలో ఉన్న ఎంతోమందికి అండగా నిలబడ్డారు. తెలంగాణ ఉద్యమంలో చురుగ్గా పాల్గొని అనంతరం, తెలంగాణ ప్రసాదించిన అగ్ర నాయకత్వం రథ సారథి సోనియా గాంధీ కుటుంబం పట్ల విధేయులుగా "రాహుల్ గాంధీ ఫౌండేషన్" ను స్థాపించిరాష్ట్రకార్యదర్శిగా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ 'రాహుల్ సైన్యం' ఏర్పాటు చేశారు. కరడుగట్టిన కాంగ్రెస్ కుటుంబంలో ఉంటూ అందరికీ అందుబాటులో అజాత శత్రువుగా, అందరి వాడిగా పార్టీలకు అతీతంగా అందరితో స్నేహపూర్వకంగా వ్యవహరించారు. దుర్గా మహేష్ కుటుంబ ప్రస్తానం పరిశీలిస్తే మూడు తరాలుగా పైడిపల్లి వారి కుటుంబం కాంగ్రెస్ పార్టీని అంటిపెట్టుకుని ది. తండ్రి పైడిపల్లి మనోహర్ రావు గత 40 సం.లుగా కరుడుగట్టినకాంగ్రెస్ వాది. ప్రజా హిత కార్యక్రమాలు చేయుటతో పార్టీలకు అతీతంగా దుర్గామహేష్ కు పలు కుల సంఘాల మన్ననలు పొందారు. ఏది ఏమైనా పైడిపల్లి దుర్గా మహేష్ ను పదవే వరించింది అని ఆనోటా ఈనోటా చర్చ జరుగుతున్నది

## అనారోగ్యంతో బాధపడుతున్న వ్యక్తికి అండగా నేస్తం ట్రస్ట్

*బూర్గంపహాడ్,డిసెంబర్11, (ప్రజా జ్యోతి ):*

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ మండలం ముసలమడుగు గ్రామానికి చెందిన పెరుమాళ్ళ ముత్తయ్య స్థానిక ఐటీసీలో క్యాజువల్ వర్కర్ గా పనిచేస్తున్నాడు.ఇతనికి భార్య సునీత ఒక పాప అక్షర, తల్లిదండ్రులు నర్సయ్య ,లక్ష్మి ఉన్నారు. ఇటీవల తీవ్ర అనారోగ్యానికి గురి కావడంతో ఖమ్మంలోనీ ప్రవేట్ ఆసుపత్రి తీసుకెల్లి వైద్య పరీక్షలు చేయగా కిడ్నీ, లివర్ ఇన్ఫెక్షన్ వ్యాధి కావడంతో ఐసీయూలో చికిత్స పొందుతున్నాడు. రెక్కాడితే డొక్కాడని కుటుంబం కావడంతో దాతల కోసం ఎదురుచూస్తున్నారు. ఈ తరుణంలో మొరంపల్లి బంజరు గ్రామానికి చెందిన నేస్తం వెల్ఫేర్ చారిటబుల్ ట్రస్ట్ స్పందించి బుధవారం వైద్య ఖర్చుల నిమిత్తం రూ.8000/– ఆర్థిక సాయంగా అందజేసి అండగా నిలిచారు. ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ బత్తుల రామకొండా రెడ్డి మాట్లాడుతూ బూర్గంపాడు మండల పరిధిలోనే కాకుండా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యాప్తంగా నేస్తం ట్రస్ట్ సేవలు గుర్తించిన ఎంతో మంది మిత్రులు నేస్తం ట్రస్ట్‌ను సంప్రదిస్తే ఆపదలో వున్న పేదవారికి సహాయం చేస్తారని చెప్పడం వలన వారు నేరుగా సహాయం కోరుతున్నారు. ముత్తయ్య కుటుంబ దయనీయ పరిస్థితి తెలపడంతో వెంటనే స్పందించి వైద్య ఖర్చుల నిమిత్తం రూ 8,000/– ఆర్థిక సహాయం అందించినట్లు తెలిపారు. పేద వారికి సహాయం చేయడంలో నేస్తం ట్రస్ట్ ముందు వుంటుందని పలువురు చెప్పడంతో మాకు ఎంతో ఆత్మ సంతృప్తి కలిగిస్తుందని, నేస్తం ట్రస్ట్ చేస్తున్న సేవలను జిల్లా వ్యాప్తంగా తెలిసి పేదవారికి సహాయం చేసే అవకాశం రావడానికి ముఖ్య కారణమైన పాత్రికేయులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ ఇండ్ల రాజేష్,కోశాధికారి కైపు రాజేందర్ రెడ్డి, సభ్యులు బత్తుల రామ కొండా రెడ్డి (సొసైటీ డైరెక్టర్ ) సంకా సురేష్, కైపు రమేష్‌రెడ్డి , ఆవుల నాగార్జున ,డి బాల నారాయణరెడ్డి,స్థానిక గ్రామస్తులు జి రవి పాల్గొన్నారు.



## ముగిసిన మండల స్థాయి సీఎం కప్ క్రీడలు

### ముగింపు వేడుకల్లో పాల్గొన్న తహసిల్దార్..

*బూర్గంపహాడ్,డిసెంబర్ 11, (ప్రజా జ్యోతి ):*

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల నందు జరుగుతున్న సీఎం కప్ క్రీడలు బుధవారం ముగిసాయి. కార్యక్రమంలో విజేతలకు బూర్గంపహాడ్ స్పెషల్ ఆఫీసర్ వెంకటేశ్వర్ రెడ్డి, బూర్గంపాడు తహశీల్దార్ ముజాహిద్,ఎంపిడిఓ జమలా రెడ్డి,ఎంఈఓ యదుసింహరాజు,ఎస్సై నాగభిక్షం చేతులమీదుగా బహుమతులను ప్రధానం జరిగింది. ఖో ఖో బాలుర విభాగంలో ప్రథమ బహుమతి కృష్ణసాగర్ పంచాయితీ గెలుచుకోగా, ద్వితీయ బహుమతి నకిరిపేట పంచాయతీ కైవసం చేసుకుంది.వాలీబాల్ బాలుర విభాగంలో కృష్ణసాగర్ ప్రథమ బహుమతి గెలుచుకోగా, ద్వితీయ బహుమతి సోంపల్లి పంచాయతీ గెలుచుకుంది. అదేవిధంగా కబడ్డీ బాలుర విభాగంలో ప్రథమ బహుమతి బూర్గంపాడు పంచాయతీ గెలుపొందగా ద్వితీయ బహుమతి అంజనాపురం పంచాయతీ గెలిచింది. బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమంలో ఎంపీడీవో జమలారెడ్డి ప్రసంగం క్రీడాకారులను ఉత్సాపరిచేలా కేరింతలు కొట్టేలా సాగింది. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు విద్యాసాగర్, యనమదల వేణుగోపాల్, జనార్ధన్, పూర్ణచంద్రరావు, హరికృష్ణ, రాము, కృష్ణ, తులసి రాములతో పాటు పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## పంచాయతీ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

### ఐ.ఎఫ్.టి.యు నాయకులు డిమాండ్ చేశారు.

*టేకులపల్లి, డిసెంబర్ 11,ప్రజాజ్యోతి:*

గ్రామపంచాయతీ కార్మికులకు పెండింగ్ వేతనాలు చెల్లించాలని గ్రామపంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ ప్రగశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ ఐ ఎఫ్ టి యు జిల్లా కమిటీ పిలుపులో భాగంగా బుధవారం టేకులపల్లి ఎంపీడీవో కి టేకులపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో వినతి పత్రం సమర్పించడం జరిగింది .ఈ సందర్భంగా ఐ ఎఫ్ టి యు రాష్ట్ర నాయకులు డి. ప్రసాద్ తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్( ఐ ఎఫ్ టి యు )జిల్లా నాయకులు కత్తుల ఎర్రయ్య మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు గ్రామపంచాయతీ కార్మికులు గ్రామాలను శుభ్రపరుస్తూ పల్లెలను సుందరంగా తీర్చిదిద్దుతున్న గ్రామపంచాయతీ కార్మికులు సకాలంలో వేతనాలు అందక అవస్థలు పడుతున్నారని అన్నారు. గతంలో గ్రామపంచాయతీ కార్మికులు సమ్మె చేసిన సమయంలో నాటి ప్రతిపక్ష పార్టీ అయినా కాంగ్రెస్ మేము అధికారంలోకి వస్తే గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని నేడు అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను మరిచిపోయారని అన్నారు. తక్షణమే గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించని యెడల ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలియజేశారు. 14 తారీఖున కొత్తగూడెంలో జేఏసీ ఆధ్వర్యంలో జరుగు సదస్సును జయప్రదం చేయాలని కార్మికులకు పిలుపునిచ్చారు .ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు నాయకులు, జినకా ప్రసాద్ . పెనక సంపత్,బాబు మహేష్. తార్య. లింగ. అశోక్ నరేందర్ . సురేష్ మాడే వెంకటేశ్వర్లు. జంపన్న తదితరులు పాల్గొన్నారు .



# ఉత్సవ విగ్రహాల సంప్రోష్ణ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే మెచ్చా





దమ్మపేట,డిసెంబర్11(ప్రజాజ్యోతి) మండలకేంద్రంలోని శ్రీసంతానవేణు గోపాల స్వామి దేవస్థానము నందు బుధవారం జరిగిన ఉత్సవ విగ్రహాల సంప్రోష్ణ కార్యక్రమంలో అశ్వారావు పేట నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జీ ,మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.అనంతరం ఆలయ కమీటీ ఆధ్వర్యంలో మెచ్చాను శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ క్రమంలో అక్కడ ఉన్న భక్తులందరితో మెచ్చా నాగేశ్వరరావు ఆత్మీయంగా మాట్లాడుతూ సమయం గడిపారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నియోజకవర్గనాయకులుదారా యుగంధర్,అంకత ఉమ మహేశ్వర రావు, పార్టీ మండల ఉపాధ్యక్షులు గాజుబోయిన ఏసు బాబు,మండల నాయకులు అబ్దుల్ జిన్నా,పాకనాటి శ్రీను,యార్లగడ్డ శ్రీను,దారా జనార్ధన్, దారా శ్రీను,ఇప్ప శేషాద్రి,రూపా రాంబాబు,తదితరులు పాల్గొన్నారు.

# పాత పాల్వంచ ఆంజనేయస్వామి దేవాలయంలో అయ్యప్పస్వామి పడిపూజలో పాల్గొన్న -కొత్వాల

పాల్వంచ,డిసెంబర్11 (ప్రజాజ్యోతి):



పాత పాల్వంచలోని భక్తంజనేయ స్వామి దేవాలయంలో అయ్యప్ప స్వామి పడిపూజను ఘనంగా నిర్వహించారు,మంగళవారం రాత్రి దేవాలయంలో పూజారి బృందావనం నర్సింహమూర్తి ఆధ్వర్యంలో అయ్యప్పస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వాములు భక్తిగీతాలు ఆలపించారు, మహిళలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు,పడిపూజలో పాల్గొన్నకొత్వాలఅయ్యప్పస్వామి పడిపూజలో రాష్ట్ర మార్క్ఫెడ్ డైరెక్టర్,డిసిఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు పాల్గొని,ప్రత్యేక పూజలు చేశారు,ఈ కార్యక్రమాల్లో గురుస్వాములు బండెల శ్రీనివాస్ స్వామి,మల్లెల నాగేందర్ స్వామి,పుప్పాల వెంకటేశ్వర్లు స్వామి,ముదిగొండ వెంకన్నస్వామి,తదితరులు పాల్గొన్నారు.



# జర్నలిస్ట్ పై దాడిని ఖండించిన ప్రజాప్రెస్ క్లబ్

దమ్మపేట,డిసెంబర్ 11(ప్రజాజ్యోతి);

జర్నలిస్ట్ పై సినీనటుడు మోహన్ బాబు దాడిని దమ్మపేట ప్రజాప్రెస్ క్లబ్ సభ్యులు తీవ్రంగా ఖండించారు. ఈ క్రమంలో ప్రెస్ క్లబ్ చైర్మన్ ఎస్ కె దస్తగిర్ మాట్లాడుతూ వర్కింగ్ జర్నలిస్ట్ ల హక్కులు ,విధులపై అత్యున్నత న్యాయస్థానాల తీర్పులను బేఖాతరు చేస్తూ జర్నలిస్ట్ పై భౌతిక దాడి చేయడం హేయమని మోహన్ బాబు చర్యలను తీవ్రంగా ఖండించారు. జర్నలిస్ట్ లపై దాడులు చేసిన వారు ఎంతటి వారైనా శిక్షార్హులని తెలియజేశారు. పాత్రికేయుడి పై దాడిచేసిన మోహన్ బాబు ను తక్షణమే అరెస్ట్ చేసి,హత్యాయత్నం కేసును నమోదు చేయాలని, లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా జర్నలిస్ట్ సంఘాల ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమం లో ప్రజా ప్రెస్ క్లబ్ సభ్యులు బజ్జూరి శ్రీనివాస్ రావు, ఎస్ కే ఖాసీం,మహమ్మద్ అబ్దుల్ వసీమ్ అక్రమ్,మేకల ఉపేంద్ర,బొబ్బిలి రాకేష్,నడ్డి సాయి,ఎస్ కే సాలర్,పరిటాల రాము ,గుళ్ళా రాంబాబు,నూనె హనుమంతరావు, రంజిత్ తధితరులు పాల్గొన్నారు.



# సీపీఐ(ఎంఎల్)మాస్ లైన్ జిల్లా కమిటీ సభ్యులు నిమ్మల రాంబాబు, బంద్రుగొండ మాజీ సర్పంచ్ వగెల పద్మ సీపీఐ లో చేరిక

## ప్రజా సమస్యల పరిస్కారమే సిపిఐ ఏకైక అజెండా – సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం

పాల్వంచ,డిసెంబర్ 11 (ప్రజా జ్యోతి):




సీపీఐ(ఎంఎల్ )మాస్ లైన్ జిల్లా కమిటీ సభ్యులు నిమ్మల రాంబాబు,బంద్రుగొండ మాజీ సర్పంచ్ వగెల పద్మ బుధవారం స్థానిక చంద్ర రాజేశ్వర రావు భవన్ లో సీపీఐ లో చేరారు.పార్టీలో చేరుతున్న వారికి సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిస్కారమే సిపిఐ ఏకైక అజెండాని, కార్మికులకు, కర్షకులకు, పేదవర్గాల ఎర్ర జెండానే భరోసాగా నిలుస్తోందని,వందేళ్లుగా ప్రజలపక్షం వహిస్తూ బలమైన రాజకీయ శక్తిగా సిపిఐ నిలబడిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సీపీఐపట్టణకార్యదర్శి అడుసుమిల్లి సాయిబాబా,మండలకార్యదర్శి వీసంశెట్టి పూర్ణచంద్రరావు,జిల్లా సమితి సభ్యులు ఉప్పుశెట్టి రాహుల్ ,డి సుధాకర్, ప్రజా సంఘాల నాయకులు వీసంశెట్టి విశ్వేశ్వరరావు,ఇట్టి వెంకట్రావు, అన్నరపు వెంకటేశ్వర్లు,శనగారపు శ్రీనివాస్ రావు,ఎండ్ అస్లాం,మాజీ సర్పంచ్ భూక్యా విజయ్,కొత్త సురేష్,కోటి నాగేశ్వరావు,ఆదినారాయణ,బానోత్ రంజిత్,వెంకన్న బొమిన సత్యనారాయణ, sk లాల్ పాషా,తదితరులు పాల్గొన్నారు.

# మత్తు పదార్థాలకు బానిస కావొద్దు

## –టేకులపల్లి సిఐ సురేష్



ఆళ్ళపల్లి.డిసెంబర్11.ప్రజాజ్యోతి

మండల పరిధిలోని అనంతోగు,ముత్తాపురం జీకే గొత్తికోయ గుంపు గ్రామాలను బుధవారం టేకులపల్లి సిఐ సురేష్, స్థానిక ఎస్సై రతీస్ సందర్శించి ప్రజల ఆరోగ్య క్షేమాలు అడిగి తెలుసుకుని ఆరోగ్య జాగ్రత్తలు పాటించాలని సూచించారు. తదనంతరం గొత్తి కోయ గ్రామస్తులతో మాట్లాడుతూ... ఎవరు కూడా చెడు అలవాట్లకు గంజాయి మత్తు పదార్థాలకు బానిస కాకుండా వాటికి దూరంగా ఉండాలని, మావోయిస్టు వారోత్సవాలు సందర్భంగా మీ గ్రామాలలో కొత్త వ్యక్తులు ఎవరైనా తారాసపడితే వెంటనే పోలీస్ స్టేషన్ కి సమాచారం అందించాలని కోరారు.

# మూతపడ్డ కేజీబీవీ పాఠశాలలు , ఎం ఆర్ సి



టేకులపల్లి, డిసెంబర్11,ప్రజాజ్యోతి:

తెలంగాణ రాష్ట్రంలో ఉన్న సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మె ఇవాల్టి కి రెండు రోజులకు చేరింది అందులో భాగంగా సమగ్ర శిక్ష ఉద్యోగుల రాష్ట్ర జిల్లా జాక్ పిలుపు మేరకు టేకులపల్లి మండలంలో ఉన్న సమగ్ర శిక్ష ఉద్యోగులు అందరూ ఈ సమ్మెలో పాల్గొనడం జరిగింది అందుకుగాను టేకులపల్లి మండలం లో ఉన్న మండల వనరుల కేంద్రం (ఎం ఆర్ సి) కేజీబీవీ పాఠశాలలుమూతపడడం వలన మండల విద్యాధికారి జగన్ కేజీబీవీ పాఠశాలను విజిట్ చేసి కేజీబీవీ లో ఉన్న పిల్లలకు పాఠాలు చెప్పడం జరిగింది .ఇందులో టేకులపల్లి కేజీబీవీ ఉపాధ్యాయులు వర్కర్, ఎంఐఎస్, సిసిఓ, సిఆర్పిఎస్, ఐఆర్పిఎస్ ,మెసెంజర్స్ పాల్గొనడం జరిగింది

# ఉత్సాహంగా కొనసాగిన సీఎం కప్ క్రీడా పోటీలు



ఆళ్ళపల్లి.డిసెంబర్11.ప్రజాజ్యోతి

గ్రామీణ స్థాయిలో క్రీడాకారుల ప్రతిభను గుర్తించేందుకు ప్రభుత్వం సీఎం కప్ క్రీడా పోటీలను ప్రారంభించిందని ఎంపీడీవో తేజావత్ శ్రీను, మండల విద్యా శాఖ అధికారి ఎంఈఓ శాంతరావు అన్నారు. మండల పరిధిలోని బుధవారం ఎంపీడీవో కార్యాలయం ప్రాంగణంలో వివిధ పాఠశాల విద్యార్థులచే మండల స్థాయి క్రీడా పోటీలు నిర్వహించారు. మండల స్థాయిలో ప్రతిభ చాటిన క్రీడాకారులు మర్కోడు ఆశ్రమ పాఠశాల విద్యార్థులు ఖో-ఖో, వాలీబాల్, రన్నింగ్ పోటీలో విజయం సాధించి జిల్లా స్థాయికి ఎంపికయ్యారు. తదనంతరం ఘన విజయం సాధించిన క్రీడాకారులకు స్థానిక ఎస్సై రతీస్ చేతుల మీదుగా షీల్డ్ అందజేసి బహుమతులు అందజేశారు. ఈ ఘన విజయాన్ని సాధించిన విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఈసం ముత్తయ్య, మండల ప్రజలు ప్రత్యేక అభినందనలు తెలిపారు.



## కాంగ్రెస్ లక్ష్యం తెలంగాణ అభివృద్ధి



**కొత్తగూడెం / డిసెంబర్ 11 (ప్రజాజ్యోతి):**

కొత్తగూడెం ఏరియా రుద్రంపూర్ లో ఐ ఎన్ టి యు సి ముఖ్య నాయకుల సమావేశం కొత్తగూడెం ఐ ఎన్ టి యు సి వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణలో రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఏర్పడినటువంటి ప్రజా ప్రభుత్వం చేసిన పనులు రైతు సంక్షేమం కోసం రైతు రుణమాఫీ, మహిళల సంక్షేమం కోసం గృహలక్ష్మి పథకం కింద రెండు వందల యూనిట్ల ఉచిత విద్యుత్తు, ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం, 10 లక్షల రాజీవ్ ఆరోగ్యశ్రీ, యువకుల కోసం ఉద్యోగ నోటిఫికేషన్లు ఇలా అనేక పథకాలను ప్రవేశపెట్టిందన్నారు. తెలంగాణలో అన్ని వర్గాల ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం మేలు చేస్తూనే, సింగరేణి పరంగా సింగరేణి కార్మికుల చిరకాల వాంఛ అయినటువంటి కార్మికుల సొంతింటి కల, ఫెర్క్స్ పై ఇన్కమ్ టాక్స్ మాఫీ, వంటి హామీలను అధ్యక్షులు ఐఎన్టిసి అధ్యక్షులు డాక్టర్ సంజీవరెడ్డి సూచన మేరకు సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తూనే డిపెండెంట్ ఉద్యోగాల వయోపరిమితి 35 సంవత్సరాల 40 సంవత్సరాల పెంపు, రామగుండంలో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లు, 800 మెగావాట్ల పవర్ ప్లాంట్, ఒరిస్సాలోని ప్రాజెక్టు నిర్మాణం కొరకు, కోటి రూపాయల ప్రమాద భీమా తో పాటు, స్థానికులకు 80 శాతం ఉద్యోగాలు, సోలార్ పవర్ ప్లాంట్ల నిర్మాణం, సెంట్రల్ కౌన్సిల్ మీటింగ్ లో ఏదైతే గతంలో కష్టకాలంలో పార్టీని వీడి వెళ్లారో వారిని పార్టీలోకి తీసుకోవద్దని , యూనియన్, కాంగ్రెస్ పార్టీని నిపటిష్టంగా చేయడానికి తీర్మానం, తెలంగాణ రాష్ట్రంలో ప్రజాపాలన యందు ప్రజల సంక్షేమ అభివృద్ధి తో పాటు సింగరేణి కార్మికుల హక్కులు ఆకాంక్షలను ముందు తీసుకెళ్లడానికి, సహకరించినటువంటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఐటీ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, ఐ ఎన్ టి యు సి ప్రెసిడెంట్ డాక్టర్ సంజీవరెడ్డి, సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ లకు సహకరించిన ప్రతి ఒక్కరికి కొత్తగూడెం ఐఎన్టియుసి తరఫున కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్, బ్రాంచ్, పిట్, కమిటీ మెంబర్స్ కాలం నాగభూషణం, బూటిక రాజేశ్వరరావు, జిదుల రాజేశ్వరి రావు, సకినాల సమ్మయ్య, ఎస్.కె గౌస్, మంగని అశోక్, విప్లవ రెడ్డి, పోషం శ్రీనివాస్, సదానందం, కాసర్ల సమ్మయ్య, చిలక రాజయ్య, గోపి కుమార్ , నటరాజ్ , సత్తార్ భాష, మోహన్ రెడ్డి, వసంత్, సిహెచ్ కుమార్ , సాగర్, గణేష్, రామ్ సింగ్, బుక్క శ్రీనివాస్, రాజేంద్రప్రసాద్, దాసిరవీందర్ , భరత్, మల్ రెడ్డి, వసంత్, కోల రమేష్, వెంకటేశ్వర్లు, పిట్ట శీను, రమాకాంత్, శ్రీను , సమ్మయ్య, శివ, రహిమాన్ తదితరులు పాల్గొన్నారు.

## దురుసు స్వభావంతో జర్నలిస్టులపై దాడి చేస్తారా..?

### మోహన్ బాబు ను వెంటనే అరెస్టు చేయాలి

### నియోజకవర్గ కేంద్రంలో రాస్తారోకో నిర్వహించిన పాత్రికేయులు

**అశ్వారావుపేట, డిసెంబర్ 11, ప్రజాజ్యోతి:**




సినీ నటుడు మోహన్ బాబుకు ఎంత దురుసు స్వభావం ఉంటే జర్నలిస్టులపై దాడి చేస్తారని, మోహన్ బాబును వెంటనే అరెస్టు చేయాలని అశ్వారావుపేట నియోజకవర్గం కేంద్రంలో పాత్రికేయులు పట్టణంలోని ప్రధాన వీధులు గుండా ర్యాలీ నిర్వహించి, రాస్తారోకో నిర్వహించారు. ఈ రాస్తారోకోకు సిపిఐ జిల్లా నాయకులు సయ్యద్ సలీం మద్దతు పలికి మాట్లాడుతు సమాజంలో పాత్రికేయుల పాత్ర అత్యుత్తమమైనదని వారిపై మోహన్ బాబు దాడి చేయడం హేయమైన చర్య అన్నారు. మోహన్ బాబు వెంటనే అరెస్టు చేసి గాయపడిన జర్నలిస్టులకు న్యాయం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మౌలాలి, వాసు, రవి కిరణ్, వలి పాషా, తోకల హరీష్ గుప్తా, మోహన్, వెంకటేష్, నాగబాబు నాయుడు, ఉదయ రాఘవేంద్ర ,భాస్కర్ ,కన్నా, కనకారావు, అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## పివికే5ఇంక్లైన్ గనిలో మల్టీ డిపార్ట్మెంట్ టీం సభ్యుల సమావేశం

**రుద్రంపూర్ సింగరేణి / డిసెంబర్ 11 (ప్రజాజ్యోతి):**



కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం షాలేం రాజు ఆధ్వర్యంలో కొత్తగూడెం ఏరియాలోని పివికే 5ఇంక్లైన్ నందు మల్టీ డిపార్ట్మెంట్ టీం సమావేశంను నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మల్టీ డిపార్ట్మెంట్ టీం సభ్యులు మాట్లాడుతూ సింగరేణి సంస్థ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్. బలరాం ఆదేశానుసారం సింగరేణి సంస్థలోని ఉద్యోగులందరూ నాణ్యమైన బొగ్గును ఉత్పత్తి చేస్తూ వినియోగదారులకు అందించేందుకు ప్రతి ఒక్కరు మనకు నిర్దేశించిన లక్ష్యాన్ని రక్షణతో సమైఖ్యంగా, సమర్ధవంతంగా, సక్రమంగా, నిజాయితీతో నిర్వహిస్తూ సంస్థ అభివృద్ధికి కృషి చేయాలనే దృక్పదంతో మొత్తం 11 ఏరియాలలో మల్టీ డిపార్ట్మెంట్ టీమ్ తో ఏరియాలో బుధవారం న పివికే.5ఇంక్లైన్ లో మల్టీ డిపార్ట్మెంట్ టీం సమావేశంను ఏర్పాటు చేసినట్లుగా తెలియజేయడం జరిగిందన్నారు. ముఖ్యంగా పివికే.5ఇంక్లైన్ నందు అత్యధిక గైర్హాజరు ఉంటుందని అందువలన గనికి నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాన్ని అందుకోవడంలో వెనుకంజలో ఉందని అందువలన గైర్హాజరు శాతాన్ని తగ్గించి ఉత్పత్తిని పెంచాలని తెలియజేయడం జరిగిందన్నారు. అలాగే ఈ ఆర్థిక సంవత్సరంలో గనిలో ఎటువంటి సీరియస్ యాక్సిడెంట్ లేకుండా ఉత్పత్తి సాధించినందుకు గని ఉద్యోగులందరకి మల్టీ కమిటీ టీం సభ్యులు ప్రత్యేక అభినందనలు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా పివికే. 5 ఇంక్లైన్ ఏజెంట్ మాట్లాడుతూ మన సంస్థ, మన గని మన బాధ్యతలను వివరించే ఇటువంటి సమావేశం ఏర్పాటు చేయడం ద్వారా మన సంస్థ యొక్క స్థితిగతులను తెలుసుకొనుటకు ఎంతగానో ఉపయోగపడుతుందని అలాగే ప్రతి ఒక్కరూ అంకితభావంతో సమిష్టి కృషితో నాణ్యత, ఉత్పత్తి, ఉత్పాదకతలను పెంచుదాం, సంస్థను ముందుకు తీసుకుపోదాం అని తెలిపారు. అనంతరం డిజిఎం(ఐఈడి) ఎన్.యోహాన్ మల్టీ డిపార్ట్మెంట్ టీం సమావేశం యొక్క ఉద్దేశమును అనగా సింగరేణి సంస్థ ఉత్పత్తి, ఉత్పాదకత, మిషనరీ పనితనం, ఉత్పత్తి వ్యయం , ఉద్యోగుల సంక్షేమ కొరకు సింగరేణి సంస్థ తీసుకుంటున్న కార్యక్రమాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా హాజరైన ఉద్యోగులందరికీ వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎజిఎం (ఫైనాన్స్) కే. హనా సుమలత, డిజిఎం(ఐఈడి)ఎన్.యోహాన్, డిజిఎం (పర్సనల్), బి. శివ కేశవరావు, పివికే.5ఇంక్లైన్ ఏజెంట్ బి. రవీందర్, మేనేజర్ శ్యాం ప్రసాద్, ఎస్.ఈ (ఐఈడి). కే.ఆర్.నాగభూషణం, గని రక్షణ అధికారి వై.వి.ఎస్. కే కిషోర్ బాబు, సంక్షేమ అధికారి గోవర్ధన హరీష్, ఇతర ఉద్యోగులు, సూపర్వైజర్లు, అధికారులు, యూనియన్ ప్రతినిధులు పాల్గొనడం జరిగింది.